



2 లో

## ప్రకాశం లో టీడీపీ హవా..పిటిఎస్

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 02 ఆదివారం సంపుటి : 28 సంచిక : 135

# అట్టహాసంగా హనుమత్ శోభాయాత్ర

- పాల్గొన్న విహెచ్పీ నాయకులు యక్కలి రాఘవులు



అగ్ని న్యూస్,మార్కాపురం:
మార్కాపురం పట్టణంలో శనివారం సాయంత్రం హనుమత్ జయంతిని పురస్కరించుకుని శోభాయాత్ర అట్టహాసంగా నిర్వహించారు. తర్లుపాడు రోడ్డులోని ఆంజనేయస్వామి దేవాలయం వద్ద నుండి కోర్టు సెంటర్, కంభం బస్టాండ్, దోర్నాల బస్టాండ్, నెహ్రూ బజార్, రథం బజార్, అమ్మవారి శాల వీధి మీదుగా చెన్నకేశవ స్వామి ఆలయానికి శోభాయాత్ర చేరుకుంది. శోభాయాత్ర ను విశ్వహిందూ పరిషత్ జాతీయ సంయుక్త ప్రధాన కార్యదర్శి యక్కలి రాఘవులు, విహెచ్పి రాష్ట్ర నాయకులు సూర్యనారాయణ మూర్తి, జిల్లా నాయకులు హరిహరరావు, వీరారావు, శోభాయాత్ర కమిటీ ప్రతినిధులు శిరసనగండ్ల శ్రీనివాసులు, దేవిశెట్టి చంద్రశేఖర్లు ప్రారంభించారు. శోభాయాత్రలో మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జై శ్రీరామ్.. జై జై శ్రీరామ్, పవన సుత హనుమాన్ కి జై, రామలక్ష్మణ జానకి జై బోలో హనుమాన్ కి అని నినాదాలు చేస్తూ శోభాయాత్ర వైభవంగా సాగింది. 2 లో

## జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలు


- కలెక్టర్ దినేష్ కుమార్



అగ్ని న్యూస్,ఒంగోలు:
ఈనెల 4వ తేదీన ఒంగోలు సమీపంలోని రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలోఓట్లు లెక్కించనున్న నేపథ్యంలో ప్రజలు గుమి కూడి ఉండి ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు 144 సెక్షన్ అమలు చేస్తూ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. 3వ తేదీ ఉదయం 6 నుంచి 5 వతేదీ సాయంత్రం ఆరు గంటల వరకు144 సెక్షన్ అమలులో ఉంటుందని కలెక్టర్ దినేష్ కుమార్ స్పష్టం చేశారు.

## ప్రకాశం జిల్లా టీడీపీ కి 5 సీట్లే

- ఆత్మసాక్షి ఎగ్జిట్ పోల్స్




2 లో

# ప్రకాశం లో టీడీపీ హవా..పిటిఎస్

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్, ఒంగోలు: జిల్లాలో ఉన్న 12 నియోజకవర్గాల్లో యర్రగొండపాలెం నియోజకవర్గం మాత్రమే వైయస్సార్ కాంగ్రెసు పార్టీ గెలుస్తుందని, మార్కాపురం నియోజకవర్గ ఫలితం పై ఎటు చెప్పలేమని పిటియస్ (పోల్ ట్రెండ్స్ అండ్ స్ట్రాటజిస్) ప్రతినిధి శ్రీనివాస్ స్పష్టం చేశారు.జిల్లాలోని ఒంగోలు టీడీపీ కైవసం చేసుకుంటుందని, యర్రగొండపాలెం వైయస్సార్ కాంగ్రెసు పార్టీ గెలుస్తుందని చెప్పారు.దర్శి టఫ్ ఫైట్ ఉన్నప్పటికీ టీడీపీ కి గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయి అని అన్నారు.పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో టీడీపీ విజయకేతనం ఎగురవేస్తుందని ప్రకటించారు.చీరాల నియోజకవర్గం లో హెురాహెూరీ గాపోరు సాగిందని,గెలుపు టీడీపీ కే దక్కవచ్చని తెలిపారు.సంతనూతలపాడు, కందుకూరు,కొండెపీ లలో టీడీపీ గెలుస్తుందని పేర్కొన్నారు.మార్కాపురం ఫలితం పై స్పష్టత లేదు అని,గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాల్లో టీడీపీ గెలుపు ఉంటుంది అని అన్నారు.ఈ సంస్థ రాష్ట్రంలో 128 నుంచి 131 వరకు టీడీపీ కి వచ్చే అవకాశాలు ఉన్నాయని,వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి 44 నుంచి 47 సీట్లు మాత్రమే వస్తాయని పేర్కొన్నారు. ఈ సంస్థ ఇటీవల తెలంగాణ ఎన్నికల్లో ఇచ్చిన ఎగ్జిట్ పోల్స్ నిజం కావడం గమనార్హం.

# ప్రకాశం జిల్లా టీడీపీ కి 5 సీట్లే

**మొదటి పేజి తరువాయి**

అగ్ని న్యూస్ ఒంగోలు : ఆత్మసాక్షి ఎగ్జిట్ పోల్స్ ప్రకాశం జిల్లా లోని 12 నియోజకవర్గాల్లో కేవలం 5 సీట్లు మాత్రమే టీడీపీ కైవసం చేసుకుంటుందని స్పష్టం చేసింది. మిగతా 7 నియోజకవర్గాల్లో సంతనూతలపాడు లో గట్టిపోటీ ఉందని పేర్కొంది. మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ విజయం సాధిస్తుందని స్పష్టం చేసింది. టీడీపీ గెలిచే సీట్లు కందుకూరు,కొండపి, కనిగిరి, పర్చూరు, అద్దంకి మాత్రమే అని పేర్కొంది. చీరాల, ఒంగోలు, దర్శి, మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాల్లో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ విజయం సాధిస్తుందని స్పష్టం చేసింది. రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ 98 నుంచి 116 సీట్లలో విజయం సాధిస్తుందని స్పష్టం చేసింది.

# అట్టహాసంగా హనుమత్ శోభాయాత్ర

**మొదటి పేజి తరువాయి**

కాషాయ హనుమత్ ధ్వజాలతో మార్కాపురం వీధులు కళకళలాడాయి.ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఐదు ముప్పై నిమిషాలకి శోభాయాత్ర ముగించేందుకు కమిటీ ప్రతినిధులు కృషి చేశారు. డీఎస్పీ బాలసుందర్రావు నేతృత్వంలో సిఐ ఆవుల వెంకటేశ్వర్లు, పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్లు బందోబస్తు చర్యలు చేపట్టారు.శోభాయాత్ర సందర్భంగా కర్ర సాము, వేషధారణలు, కోలాటాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. యాత్రను పీవీ కృష్ణారావు, వెంకట్, అంజిరెడ్డి, రాంగోపాల్, జనార్ధన్ తదితరులు పర్యవేక్షించారు.




# రూ. 34 లక్షల ఘరానా మోసం

అగ్ని న్యూస్,మార్కాపురం: టెక్నాలజీ పుణ్యమా అంటూ అమాయకులను బుట్టలో వేసుకొని నిండా ముంచుతున్నారు సైబర్ నేరగాళ్లు. మార్కాపురం పట్టణంలో సైబర్ మోసం వెలుగులోకి వచ్చింది. సైబర్ నేరగాడు సోషల్ మీడియాలో వచ్చిన లింకును ఓపెన్ చేస్తే షేర్ మార్కెట్లో లాభాలు వస్తాయని బ్యాంకు ఉద్యోగికి టోకరా వేసి, ఆ ఉద్యోగి నుంచి రూ.34 లక్షలు కాజేశాడు.రోజులు గడుస్తున్నా డబ్బుల విషయంలో స్పందించకపోవడంతో మోసపోయానని గ్రహించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



# వడదెబ్బ తో వ్యక్తి మృతి

అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని రాయవరం గ్రామంలో మసాలా బండి నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న కంది శ్రీనివాస్ రెడ్డి (45) ఎండ తీవ్రతతో మృతి చెందాడు. అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే హుటాహుటిన జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.వైద్యశాలకు చేరిన సమయంలోనే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గత వారం రోజులుగా ఎండ తీవ్రత అధికమవడంతో ఎండ వేడి తట్టుకోలేక అస్వస్తతకు గురి అయి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియ జేస్తున్నారు.



# ఘనంగా హనుమాన్ జయంతి

అగ్ని న్యూస్, కంభం : హనుమాన్ జయంతి సందర్భంగా కంభం గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం నుండి మేళ తాళాలతో, కోలన్నతో ఆంజనేయ స్వామి ఊరేగింపు ఘనంగా జరిగినది.ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ స్వామి గుడి కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ ఆర్మడ్ గార్డ్ సయ్యద్ ఇబ్రహీం పదవీ విరమణ




అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని గిద్దలూరు పట్టణంలోని యూనియన్ బ్యాంక్ లో ముండ్లపాడు గ్రామానికి చెందిన ఆర్మడ్ గార్డ్ గా పనిచేస్తున్న సయ్యద్ ఇబ్రహీం పదవీ విరమణ కార్యక్రమంను యూనియన్ బ్యాంక్ సిబ్బంది శనివారం ఘనంగా నిర్వహించారు.పదవీ విరమణ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ పి.వి.వి.ఏస్.యం.మూర్తి మాట్లాడుతూ సయ్యద్ ఇబ్రహీం 2006 వ సంవత్సరం జూన్ నెల 17వ తేదీన ఉద్యోగంలో చేరడం జరిగిందని, 2024 వ సంవత్సరం మే నెల 31వ తేదీన పదవీ విరమణ చేయుచున్నారని,యూనియన్ బ్యాంక్ నందు ఆర్మడ్ గార్డ్ గా పనిచేస్తున్న సయ్యద్ ఇబ్రహీం గత ఆంధ్రా బ్యాంక్ నుండి ఇప్పటి యూనియన్ బ్యాంక్ వరకు ఆయన బ్యాంక్ కి చేసిన ఎనలేని సేవలను గుర్తించిన యూనియన్ బ్యాంక్ సి.జీ.యం, డి.జీ.యం మొదలగు ఉన్నత అధికారులు ఎన్నో సార్లు సన్మానాలు చేశారని తెలిపారు. ఈయన గతంలో మిలటరీ నందు ఉద్యోగం చేసి దేశ రక్షణ కోసం పని చేసి పదవీ విరమణ పొందిన మహా వీరుడు అని, పేద వారికి సహాయం చేసే గుణం కలిగిన దాత అని, మంచి మనసున్న వ్యక్తి అని, సౌమ్యుడు అని, బ్యాంక్ అభివృద్ధి కోసం ఆయన తన వంతు కృషి చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అంతే కాక బ్యాంక్ కి వచ్చే వారిలో చదువుకోని వృద్దులు, మహిళలు, వికలాంగులకు ఫారం లను నింపి ఇచ్చే అత్యంత దయా గుణం కలవాడని, బ్యాంక్ సిబ్బందితో కలిసి మెలిసి పనిచేసేవాడని, బ్యాంక్ కి వచ్చే ప్రజలను ఎంతో గౌరవించే వాడని, ఆయన బ్యాంక్ కి చేసిన సేవలు ఎనలేనివని ఇలాంటి మంచి వ్యక్తి పదవీ విరమణ కావడం చాలా భాధాకరంగా వున్నా ఆయన ఆరోగ్యంగా ఉండాలని, భార్యా పిల్లలతో, బంధువులతో, స్నేహితులతో ఆనందం గా ఉండాలని దేవున్ని కోరుకుంటున్నానని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఒంగోలు డి.జీ.యం.రవి శుభాకాంక్షలు తెలియచేశారు.సన్మానం అనంతరం సయ్యద్ ఇబ్రహీం అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ పి.వి.వి.ఏస్. యం మూర్తి, అసిస్టెంట్ మేనేజర్లు పవన్ కుమార్ రెడ్డి, బి.రవీంద్ర బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ పృథ్వీ రాజు, బ్యాంకు స్టాఫ్ కృష్ణారెడ్డి, అనీల్, ప్రభావతి, ప్రణవి, ఏ.బి.డి.తాఛర్, కిరణ్, అనీల్, నారాయణమ్మ, కొమరోలు యూనియన్ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ షేక్ అబ్దుల్ ఫరూక్, వారి సిబ్బంది, సయ్యద్ ఇబ్రహీం భార్య గౌసియా, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న ప్రవీణ్ కుమార్ రెడ్డి



అగ్ని న్యూస్,రాచర్ల: మండలంలోని ఆనుమలవీడు గ్రామంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలలో వైసీపీ నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు అందించిన తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పిడతల రాంభూపాల్ రెడ్డి, పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆలయ ధర్మకర్తలుగా వ్యవహరిస్తున్న పిడతల రాంభూపాల్ రెడ్డి, పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆలయానికి వస్తున్న భక్తుల కొరకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ లో పాల్గొనే ఏజెంట్లకు, రాజకీయ నాయకులకు అవగాహన కార్యక్రమం



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: ఈనెల 4వ తారీఖున జరగబోయే ఎన్నికల కౌంటింగ్ కి సంబంధించి పలు రాజకీయ నాయకులకు యర్రగొండపాలెంలోని తహాశిల్దార్ కార్యాలయంలో బూతులలో కూర్చునే ఏజెంట్లకు ఆర్వో వెంకట సత్యనారాయణ అవగాహన కల్పించారు. అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు,సిఐ రాములు, సంబంధిత అధికారులు ఉన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర,
మార్కాపురం

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మలేరియా నివారణ మాసోత్సవాలు



అగ్ని న్యూస్,పెద్దారవీడు: పెద్దారవీడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మలేరియా నివారణ మాసోత్సవాలు సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ ఇంటి ముందు మురుగు కాలువల్లో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని,అదేవిధంగా మురుగు కాలవలో నీరు ఎప్పటికప్పుడు పారే విధంగా చూడాలని, ఇంటి పరిసరాలలో పనికిరాని పడవేసిన  డబ్బాలు, తొట్లు, టైర్లు, కొబ్బరి చిప్పలలో వర్షపు నీరు చేరి దోమల ఉత్పత్తి జరుగుతుంది కావున వాటిని తొలగించడం చేయాలని తెలిపారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రైడే ఫ్రైడే ను పాటించి అన్ని నీటి నిల్వలను పాత్రలను శుభ్రపరిచి నీరు నింపుకోవాలని, ఇంటి పరిసరాలలో పిచ్చి మొక్కలను కంప చెట్లను నీటి నిల్వలోని గుర్రపు డెక్కలను పూర్తిగా తొలగించాలని అదేవిధంగా దోమల బెడద నుండి రక్షణ పొందుటకు దోమతెరలు వాడాలని ఈనెల ఒకటవ తేదీ నుంచి 30వ తేదీ వరకు అన్ని సచివాలయాల పరిధిలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు మలేరియా నివారణ మాస ఉత్సవాలు జరిపి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రపంచవ్యాప్త ఆరోగ్య సమతుల్యత సాధనకై మలేరియా వ్యతిరేక పోరాటాన్ని వేగవంతం చేయాలని పిలుపునిచ్చినారు. గ్రామాలలో ఎవరికైనా జ్వరం వచ్చినట్టయితే ఆశా కార్యకర్త ఆరోగ్య కార్యకర్త ముందుగానే గుర్తించి  మలేరియా నిర్ధారణ పరీక్షలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సుభాని, మలేరియా సబ్ యూనిట్ అధికారి రమేష్, ఇజ్రాయిల్, ల్యాబ్ టెక్నీషియన్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డ్వామా పిడి





అగ్ని న్యూస్,పెద్దారవీడు: మండలంలో ఉపాధి హామీ పథకంలో జరుగుతున్నటు వంటి పనులను జిల్లా డ్వామా పిడి అర్జున్ రావు పరిశీలించారు. రామయపాలెం గ్రామములో ఉపాధి పథకం ద్వారా వేసిన ఉద్యానవన శాఖ పంటలను పరిశీలించారు. అనంతరం ఉపాధి కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ఉపాధి పథకంలో నాణ్యమైన పనులను చేపట్టాలని ఎవరైనా అవక తవకలు కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి నిర్మలాదేవి, ఎంపీడీవో రాజ్ కు, ఏపీఓ మంత్రు నాయక్, క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు, కంప్యూట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

... Enter to Learn – Leave to Serve ...

# ANDHRA KESARI VIDYA KENDRAM

# AKVK

## Junior, Degree & P.G. College

**PRIVATE COLLEGE**

Anjaiah Road, Ongole,
Prakasam Dist. A.P. 523 002
Cell : 833104 1187
833104 1188




**ADMISSIONS OPEN 2024-2025**

| INTERMEDIATE | | DEGREE COURSES | | PG COURSES |
|---|---|---|---|---|
| M.P.C | C.E.C | B.Sc | B.C.A | M.Sc |
| Bi.P.C | H.E.C | B.Com | B.A | M.Com |
| M.E.C | M.L.T | | | |




KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS
MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org


ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
EAPCET/ECET CODE
KCIT
MBA/ICET CODE
KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA
KITS








Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)